తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

2026 జూన్ 6

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

## స్టాఫ్ సెలక్షన్ కమిషన్ లో పెరిగిన పోస్టుల సంఖ్య



దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు, కార్యాలయాల్లో 2026 సంవత్సరానికి గాను స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 'సి', గ్రేడ్ 'డి' ఉద్యోగాల భర్తీకి సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతూ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (SSC) గతంలో నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఏప్రిల్లో జారీ చేసిన ప్రకటన మేరకు మొత్తం 731 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే ఈ పోస్టులను పెంచిన కేంద్ర ప్రభుత్వం సవరించిన మొత్తం పోస్టులతో అధికారిక ప్రకటన విడుదల చేసింది.

**జూన్ 4వ తేదీ నాటికి మొత్తం**

### 1170 పోస్టులు

ఉన్నట్లు తెలిపింది.



- రాత పరీక్షలు: జూలై – ఆగస్టు 2026 మధ్య
- పరీక్ష విధానం: CBT (200 మార్కులు)
- మార్కులు: జనరల్ ఇంటెలిజెన్స్ & రీజనింగ్ – 50
  జనరల్ అవేర్‌నెస్ – 50 | ఇంగ్లీష్ లాంగ్వేజ్ – 100
- వ్యవధి: 2 గంటలు | నెగెటివ్ మార్కింగ్: 0.25 మార్కులు
- స్కిల్ టెస్ట్: గ్రేడ్ 'C' – 100 పదాలు/నిమి, గ్రేడ్ 'D' – 80 పదాలు/నిమి
- తర్వాత: డాక్యుమెంట్ వెరిఫికేషన్ | మెరిట్ లిస్ట్: తుది ఎంపిక




## శ్రీ వేంకటేశ్వర కళాశాలలో ఇంటర్, డిగ్రీ స్థాయి కోర్సులు

తిరుమల: తిరుపతి దేవస్థానం బోర్డు (టీటీడీ) అధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో ఉచిత హాస్టల్, భోజన వసతితో ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. తెలుగు, సంస్కృతం సహా టూరిజం కోర్సుల్లోనూ ప్రవేశాలు పొందవచ్చు.




**కోర్సులు**

ప్రీ డిగ్రీ (ఇంటర్మీడియట్): సంస్కృతం, తెలుగు, హిందీ

డిగ్రీ (3 సంవత్సరాలు):
బి.ఏ (ఓ.ఎల్.), తెలుగు, సంస్కృతం,
హిందీ, టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్

**ఉచిత హాస్టల్, భోజన సదుపాయాలు**

**దరఖాస్తు చేయడం ఇలా**

జూన్ 17లోగా దరఖాస్తు చేసుకోవచ్చు.
జూలై 31లోగా దరఖాస్తు సమర్పించాలి.

సంప్రదించండి: 9848642346, 6281894208

## భవిష్యత్తుకు కొత్త దారి చూపుతున్న BS కంప్యూటర్ సైన్స్!

ఇంటర్మీడియట్ పూర్తైంది. EAPCET ఫలితాలు కూడా వచ్చాయి. కొంతమంది విద్యార్థులు మంచి ర్యాంకులతో ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్లు సాధిస్తుంటే, మరికొందరు ఆశించిన ర్యాంకు రాక ఆందోళన చెందుతున్నారు. "ఇప్పుడు ఏం చేయాలి?", "ఇంజనీరింగ్ కాకపోతే భవిష్యత్తు లేదా?" అనే ప్రశ్నలు విద్యార్థులు, తల్లిదండ్రులను వెంటాడుతున్నాయి. మారుతున్న సాంకేతిక ప్రపంచంలో ఉద్యోగ నైపుణ్యాలు కల్పించే దిశగా UGC ప్రవేశపెట్టిన Apprenticeship Embedded Degree Program (AEDP) కింద అందిస్తున్న BS Computer Science కోర్సులు విద్యార్థులకు నిలకడ అవకాశాలను అందిస్తున్నాయి.




**ఈ కోర్సు ప్రత్యేకత**

- ✔ 4 ఏళ్ల డిగ్రీ ప్రోగ్రామ్
- ✔ 2 సంవత్సరాలు క్యాంపస్ లెర్నింగ్
- ✔ 2 సంవత్సరాలు ఇండస్ట్రీ అప్రెంటిస్‌షిప్
- ✔ ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధం
- ✔ TalentSprint (Accenture భాగస్వామ్యం)
- ✔ నైపుణ్యాలు + పరిశ్రమ అనుభవం + ప్లేస్‌మెంట్ అవకాశం

### బీటెక్‌కు ప్రత్యామ్నాయమా?

సంప్రదాయ బీటెక్ కోర్సులు గణితంపై ఎక్కువ దృష్టి పెడతాయి. BS Computer Science కోర్సు మాత్రం ప్రాక్టికల్ నైపుణ్యాలు, పరిశ్రమ అవసరాలు, ప్రాక్టికల్ శిక్షణపై ఎక్కువగా దృష్టి పెడుతుంది. MPCతో పాటు BiPC, MEC, CEC విద్యార్థులు కూడా ఈ కోర్సుల్లో చేరడానికి అర్హులు.

### ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న BS కోర్సుల ప్రాధాన్యం

IITలు, IISc, IISERలు, ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాలు కూడా BS డిగ్రీలను ప్రవేశపెడుతున్నాయి. డేటా సైన్స్, కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్, పరిశోధన రంగాలకు అనుగుణంగా ఈ కోర్సులు రూపుదిద్దుకుంటున్నాయి.

### స్కిల్ ఉన్నవారిదే భవిష్యత్

డిగ్రీ మాత్రమే కాదు, స్కిల్ + అనుభవం కలిగిన విద్యార్థులకే రాబోయే దశాబ్దంలో ఎక్కువ అవకాశాలు ఉంటాయి. కోర్సు నాణ్యత, పరిశ్రమ అనుసంధానం, ఇంటర్న్‌షిప్ అవకాశాలు కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

### BS Computer Science కోర్సు ముఖ్యాంశాలు

- AI & Machine Learning
- Cyber Security
- Full Stack Development
- Data Science
- Cloud Computing
- MPC, BiPC, MEC, CEC విద్యార్థులకు అవకాశం

**నైపుణ్యం మీ బలం – సరైన కోర్సు మీ భవిష్యత్తు**